# అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

- కాంగ్రెస్‌ను నమ్మి ఆగం కావద్దు
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- కోదాడ పట్టణంలో విస్తృత ప్రచారం


కోదాడ పట్టణ ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడటౌన్, నవంబర్ 26 : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మన బతుకులు ఆగమవుతాయని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఆదివారం ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా వార్డుల ప్రజలు ఘన స్వాగతం పలికారు. మంగళ హారతులతో స్వాగతించి గజమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతుండడంతో ప్రజలు రాజకీయాలకు అతీతంగా బీఆర్ఎస్‌కు మద్దతునిస్తున్నారన్నారు. సంక్షేమం విషయంలో సీఎం కేసీఆర్ రాజీపడే ప్రసక్తే లేదని, పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. తాను ఐదేండ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతూ కష్టనష్టాల్లో ప్రజలకు తోడుగా ఉంటున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తనకకు రెండో సారి అవకాశం ఇచ్చినందున మీరందరూ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వెంపటి పద్మామధుసూదన్, పట్టణాధ్యక్షుడు చందు నాగేశ్వర్‌రావు, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు ఇర్ల రోజారమణి, కౌన్సిలర్లు, మౌలానా, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న జనం



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

# స్థానికేతరులు గ్రామాల్లో ఉండొద్దు

- ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, నవంబర్ 26 : పోలింగ్ సమీపిస్తున్నందున స్థానికేతరులు గ్రామాల్లో ఉండొద్దని ఎస్పీ రాహుల్ హెగ్డే సూచించారు. ఈ నెల 28న సాయంత్రం 5నుంచి 30వ తేదీ సాయంత్రం వరకు ముందస్తుగా జిల్లావ్యాప్తంగా 48 గంటల నిబంధన అమలు చేస్తున్నట్లు తెలిపారు. హోటల్స్, లాడ్జీల్లో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దన్నారు. ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలు మూసివేయాలన్నారు. అందులో భాగంగా 72గంటల ముందు నుంచి పోలీస్ తనిఖీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామాలు, పట్టణాలు, వార్డుల్లో నిఘా కొనసాగనున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

## రాజ్యాంగ దినోత్సవం

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఎస్పీ రాహుల్ హెగ్డే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ మహేశ్, ఆర్ఐ నారాయణరాజు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని విస్తృత ప్రచారం


కోదాడ రూరల్ : పాత గుడిబండలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ చింతా కవితారెడ్డి


నడిగూడెం : చాకిరాలలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు

కోదాడ రూరల్, నవంబర్ 26 : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ చింతా కవితారెడ్డి కోరారు. ఆదివారం పాత గుడిబండలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల బ్యాలెట్ బాక్స్‌లో మూడో గుర్తు కారుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. మండలవ్యాప్తంగా పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం చేశా రు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సలీం, దాసరి వీరబాబు, విష్ణువర్ధన్‌రావు, అబ్బినాయుడు, అమరబోయిన శ్రీనివాస్‌యాదవ్, ధరావత్ బాబ్జి, ఎస్‌కే.నబీ, బట్టు పూర్ణయ్య, కంచుగంటి గోపి, కానుమాను కోటిరెడ్డి, ఏ.అనంతరెడ్డి, శేషు, రఫీచోటు, సైదులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోతె : ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు కోరారు. మండలంలోని బీక్యాతండాలో ఆదివారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ గడ్డపై గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఉమ, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, నాయకులు ఏలూరు వెంకటేశ్వర్‌రావు, పల్స్ మన్సూర్ , శ్రీనివాస్‌గౌడ్, రామకోటయ్య, సతీశ్, జానీపాషా, నూకల శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు కొండపల్లి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు గుండాల గంగులు, బానోతు ఝాన్సీ, గాంధీ, పొనుగోటి నర్సింహారావు, రమేశ్, ఇందిరి పురుషోత్తం, నర్సిరెడ్డి, యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

నడిగూడెం : బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు అన్నారు. మండలంలోని చాకిరాలలో ఆదివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. మల్లన్న గెలుపుతోనే కోదాడ నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా నడిగూడెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో పార్టీ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, బోనగిరి ఉపేందర్, మేకల గంగరాజు, దున్నా సుధాకర్, దాసరి శ్రీను, కాసాని వెంకటేశ్, వీరబాబు, కన్నెబోయిన మురళి, శేషు, ధనయ్య, మహాలక్ష్మి, శశికళ, పద్మ, జలీల్, పాల్గొన్నారు.

చిలుకూరు : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ కార్యకర్తలు కోరారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో దొడ్డా సురేశ్, అల్సకాని జనార్దన్, నాగయ్య, సైదులు, భిక్షం, రఫీ, వీరబాబు, లింగరాజు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంతో పాటు నారాయణగూడెం, రేపాల, తాడువాయి గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.


మునగాల : నారాయణగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు


మోతె : బీక్యాతండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు, నాయకులు


చిలుకూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు


సామూహిక పుట్టినరోజు వేడుకలు జరిపిస్తున్న కోదాడ యూనిట్ విశ్రాంత ఉద్యోగులు

## సామూహిక వేడుకలతో సమస్యలు దూరం

### విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామయ్య

కోదాడ టౌన్, నవంబర్ 26 : సమస్యలు మరచిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక పుట్టిన రోజు వేడుకలు ఎంతో దోహదపడుతాయని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య, కేఆర్ఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకుడు మంత్రిప్రగడ భరత్‌రావు అన్నారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో నవంబర్ నెలలో గల విశ్రాంత ఉద్యోగుల పుట్టిన రోజు వేడుకలను ఆదివారం సామూహికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధాప్యంలో సంతోషంగా గడిపేందుకు ఇలాంటి సామూహిక పుట్టిన రోజు వేడుకలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాస్‌రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కోదాడ యూనిట్ కార్యదర్శి లక్ష్మీనర్సయ్య, జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, చిగురుపాటి వరప్రసాద్, వెంకటేశ్వర్‌రావు, భ్రమరాంబ, పందిరి రఘువరప్రసాద్, అమృతారెడ్డి, గడ్డం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.